# వార్తలు @

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

మార్చి 2019

## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



వివిధ వైద్య సందర్భాలకు నైపుణ్య ఆధారిత శిక్షణ మరియు సమస్యా పరిష్కార విధానాన్ని ప్రోత్సహించడానికి ఎగ్జిట్ కాంపిటెన్సీ సెషన్ల శృంఖలలో 14వ సదస్సు కార్నియా మరియు యాంటీరియర్ సెగ్మెంట్ వ్యాధులపై వ్యవస్థ అంతటిలోని కాంప్రిహెన్సివ్ ఫెల్లోలకు విశాఖపట్నం ప్రాంగణంలో నిర్వహించబడింది.



లెన్స్ మిషన్ నిర్వహణతో సహా లెన్సుల, ముఖ్యంగా ప్రోగ్రెసివ్ లెన్సుల అమరిక మరియు ప్రక్రియల అన్ని దశలనూ కవర్ చేసే ఒక వివరణాత్మక శిక్షణా కార్యక్రమ శృంఖలలో మొదటిది ఎల్విపిఇఐ ద్వితీయ శ్రేణి కేంద్రాలలోని ఆప్టికల్ సిబ్బందికి నిర్వహించబడింది.

తేజ్ కోహ్లి కార్నియా ఇన్స్టిట్యూట్ పీడియాట్రిక్ ఆఫ్తల్మాలజీ, స్ట్రాబిస్మస్ మరియు న్యూరో-ఆఫ్తల్మాలజీలపై మాడ్యూళ్ళతో ఎకో-పీడియా శిక్షణా సౌకర్యాన్ని ప్రారంభించింది. ఇది యువ ఆఫ్తల్మాలజిస్టులు మరియు రెసిడెంట్లకొరకు ఉద్దేశించబడిన టికెసిఐ ఆన్‌లైన్ క్లౌడ్ ఆధారిత ప్లాట్‌ఫారం - ఎకో-ఎక్స్‌టెన్షన్ ఫర్ కమ్యూనిటీ హెల్త్ కేర్ ఔట్కంస్ పొడిగింపు.



పన్నెండవ వార్షిక షాంపాలిమౌడ్ సింపోజియంలో మాస్సచుసెట్స్ ఐ అండ్ ఇయర్‌కు చెందిన ప్రొఫెసర్ రెజా దానా ఉపన్యాసం వెలువరించారు. అదనంగా, షాంపాలిమౌడ్ ఫౌండేషన్‌కు చెందిన ప్రొఫెసర్ ఆంటోనియో పరైరా మరియు పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన ప్రొఫెసర్ కె శ్రీనాథ్ రెడ్డిలచే రెండు ప్రత్యేక ఉపన్యాసాలు కూడా ఇవ్వబడ్డాయి.

డేటా సైన్స్ విత్ ఆర్ వర్క్‌షాప్ శృంఖలలో మూడవ మాడ్యూల్ ప్రాథమిక ప్రాథమిక విజ్ఞాన పరిశోధకులకు (పీహెచ్ డి విద్యార్థులు), ఫెల్లోలకు, రెసిడెంట్లకు మరియు ఆప్టోమెట్రిస్టులకు నిర్వహించబడింది.

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు



కంటి కాన్సరు చికిత్సలో పురోగతికొరకు ప్రపంచంలోని ఉత్తమ కాన్సరు సంస్థలలో ఒకటైన ఆంటోనియో షాంపాలిమౌడ్ ఫౌండేషన్ (పోర్చుగల్)తో ఒక ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ సహకారం నూతన, మార్గదర్శక పరిష్కారాలను అన్వేషించడమేకాక, జన్యు, పరమాణు మరియు కణ విశ్లేషణకుకూడా అనుమతిస్తుంది. ఆంటోనియో షాంపాలిమౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు డా లియోనార్ బెలెజే ఒప్పందంపై సంతకం చేసారు. ఫౌండేషన్ తరపున ఉపాధ్యక్షులు శ్రీ జోవ బొతెల్హో మరియు క్లినికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆంటోనియో పరైరా కూడా ఉన్నారు.



ఎల్విపిఇఐ ఆఫ్తాల్మిక్ నర్స్ అసిస్టెంట్ (ఓఎన్ఎ) శిక్షణా కార్యక్రమం పేరుపొందిన యూనివర్సిటీ ఆఫ్ రోచెస్టర్ సమిష్టి సహకారంతో నిర్వహించబడుతోంది. సహకార కార్యకలాపాల కొనసాగింపులో భాగంగా శ్రీ రాబర్ట్ డోర్మన్ మరియు శ్రీ టెర్రీ మీకం సంయుక్త శిక్షకులుగా ఎల్విపిఇఐని సందర్శించారు. ఓఎన్ఎ ట్రెయినీలలో కొందరి సన్మాన కార్యక్రమంలో కూడా వారు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవాలు

ప్రపంచవ్యాప్తంగా అనుసరించబడుతున్న, ప్రాథమిక నేత్ర సంరక్షణను సమాజంవద్దకు తీసుకువెళ్ళడంలో మార్గగామిగా పరిగణించబడుతున్న ఎల్విపిఇఐ దృష్టి కేంద్ర నమూనా ప్రస్తుతం 179 దృష్టి కేంద్రాలుగా విస్తరించింది. 179వ దృష్టి కేంద్రం టామ్స్-సేవా ఫౌండేషన్ ఆర్థిక మద్దతుతో కర్ణాటకలో బళ్ళారి జిల్లాలోని కంప్లి తాలూకాలో ప్రారంభించబడింది.



తమ ద్వితీయ శ్రేణి వ్యవస్థద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్స సంరక్షణను సమాజం ద్వారాలవద్దకు తీసుకురావాలనే తమ ప్రయత్నాలను ఎల్విపిఇఐ అహర్నిశలూ కొనసాగిస్తున్నది:



నాట్కో ఐ సెంటర్, కొత్తూర్, తెలంగాణా: గత సంవత్సరం సాధారణ అనెస్థీషియాతో క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడాన్ని కేంద్రం మొట్టమొదటిసారి చూసింది. ఈ నెల ఆరు మెల్లకన్ను మరియు శుక్ల శస్త్రచికిత్సలు చేయబడ్డాయి. అందులో ఒకటి పూర్తి శుక్లం ఉన్న ఆడశిశువుకు చేసారు. తమ ఇంటికి సమీపంలోనే ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స జరగడంపట్ల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేసారు.



నవ భారత్ ఐ సెంటర్, పాలొంచ, తెలంగాణా: ఈ ద్వితీయ శ్రేణి వ్యవస్థలో మొట్టమొదటిసారి రెండు రెటీనా శస్త్రచికిత్సలు చేయబడ్డాయి.



మార్పిడి చేయగల దాతల కార్నియాల సేకరణను నిరంతరం పెంచడానికి సంస్థ చేస్తున్న కృషిని ముందుకు తీసుకుని పోవడానికి బళ్ళారిలోని ద్వితీయ శ్రేణి కేంద్ర బృందం ప్రజలను నేత్రదాన ప్రతిజ్ఞ తీసుకునేందుకు ప్రోత్సహించడానికి పట్టణంలో 1300మంది పాల్గొన్న ఒక 5కిమీల పరుగులో అవగాహనా కార్యక్రమాల శృంఖలను నిర్వహించారు.



అమెరికన్ సితార్ కళాకారుడు జోష్ ఫైన్ బెర్గ్ శ్రావ్యమైన హిందుస్తానీ సాంప్రదాయ సితార్ ప్రదర్శనను రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రోటరీ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 ఎల్విపిఇఐలో నిర్వహించింది.

## గౌరవాలు & పురస్కారాలు

జావేద్ అలీ: కరెంట్ ఐ రిసెర్చ్ సంపాదకవర్గంలో చేరమని ఆహ్వానాన్ని అందుకున్నారు.

శుభ్రత చక్రబర్తి: (ఎ) ఎస్ హెచ్ జి ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్‌కు జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు (బి) ఆర్వో (అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ) లోని పిడిఈసి (ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్ కమిటీ)లో 2019–2022 కాలానికి సేవలనందించడానికి పునర్నియమితులయ్యారు.

ప్రశాంత్ గర్గ్: అడ్వాన్సెస్ ఇన్ టెక్నాలజీ & బిజినెస్ పొటెన్షియల్ ఆఫ్ న్యూ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ అంశంపై కంట్రోల్డ్ రిలీజ్ సొసైటీ ఇండియా ఛాప్టర్‌చే నిర్వహించబడిన 17వ అంతర్జాతీయ సదస్సులో ఒక పోస్టర్‌కు కో-పిఐగా రెండవ బహుమతి గెలుచుకున్నారు. పోస్టర్ బిట్స్ పిలాని & ఎల్విపిఇఐల మధ్య ఒక సహకారంలో భాగం.

నరేష్ గట్టు: ఆఫ్తాల్మిక్ ఫోటోగ్రాఫర్స్ సొసైటీచే మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు, మరియు ఆయన తీసిన నాలుగు ఇతర ఫోటోలకు ఒక గౌరవ ప్రస్తావన ప్రదానం చేయబడ్డాయి.

జోవిత జోసఫ్: 2018 సంవత్సరానికి తెలంగాణా అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెల్లోగా ఎన్నికయ్యారు.

ఇందర్జీత్ కౌర్: ఎస్ హెచ్ జి ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్ కోశాధికారిగా 2019–2021 కాలానికి తిరిగి ఎన్నికయ్యారు.

అభినవ్ రెడ్డి కెథిరి: వాంకోవర్లో జరగబోయే ఆర్వో వార్షిక సమావేశంలో పాల్గొనడానికి ట్రావెల్ గ్రాంట్ ప్రదానం చేయబడిన ఒక పీహెచ్‌డీ విద్యార్థి.

దిలీప్ కుమార్ మిశ్రా: బిఎంసి (బయోమెడ్ సెంట్రల్) ఆప్తల్మాలజీ సంపాదకవర్గంచే 'కార్నియా అండ్ ఎక్స్‌టర్నల్ ఐ డిజీజెస్' విభాగానికి అసోసియేట్ ఎడిటర్‌గా నియమితులయ్యారు.

మిలింద్ నాయక్: ఏషియా-పసిఫిక్ ప్రాంతానికి ప్రతినిధిగా ఎవోసిఎంఎఫ్ వెబ్ సంపాదకవర్గానికి నియమితులయ్యారు. క్రానియోమాక్సిల్లోఫేషియల్ ట్రామా మరియు పునర్నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వ్యక్తులకు ఎవోసిఎంఎఫ్ స్వరం మరియు వృత్తిపర వనరు.



గుళ్ళపల్లి ఎన్ రావ్: ఆల్ ఇండియా ఆప్తల్మాలజికల్ సొసైటీచే 2018 సంవత్సర లైఫ్ టైం అఛీవ్‌మెంట్ పురస్కారం

పవన్ వెర్కిచెర్ల: భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంనుంచి ఇన్‌స్పైర్ ఫాకల్టీ పురస్కార పరిశోధనా గ్రాంటుని అందుకున్నారు.

2018 సంవత్సరంలో ఉత్తమ వైజ్ఞానిక ప్రచురణలకు ఇండియన్ జర్నల్ ఆఫ్ ఆప్తల్మాలజీ మూడు ప్రత్యేక గౌరవాలను ప్రదానం చేసింది:
డా రాజానారాయణన్: ఐజెవొ గోల్డ్ (సహరచయిత) మరియు బెస్ట్ ఆఫ్ ఐజెవొ (మొదటి రచయిత)
డా తారాప్రసాద్ దాస్: బెస్ట్ ఆఫ్ ఐజెవొ (సంబంధిత రచయిత)

డా ప్రజ్ఞారావు, డా సయన్ బసు మరియు డా ఆంథోనీ విపిన్ దాస్ పొడి కంటి వ్యాధిపై నిర్వహించిన ఒక అధ్యయనం వ్యాధి గురించిన సరికొత్త విషయాలను కనుగొనడానికి అతిపెద్ద సంఖ్యలో కొత్త రోగులనుండి సేకరించిన 1.45 మిలియన్ రికార్డుల డేటాను విశ్లేషించి, భారతదేశంలో 2030 సంవత్సరంనాటికి పొడి కంటి వ్యాధి 275 మిలియన్ల వ్యక్తులకు ప్రభావితం చేస్తుందని అంచనా వేసారు. ఎల్విపిఇఐ మొట్టమొదటి "ఒక మిలియన్" పెద్ద డేటా అధ్యయనాన్ని పూర్తి చేయడానికి బృందం ఎల్విపిఇఐలో అంతర్గతంగా రూపొందించిన ఐస్మార్ట్ ఎలక్ట్రానిక్ వైద్య రికార్డుల వ్యవస్థను ఉపయోగించింది. ఇది 'ఆక్యులర్ సర్ఫేస్' పత్రికలో ఈ వారం ప్రచురణకు స్వీకరించడింది. ఆసుపత్రి ఆధారిత పొడి కంటి వ్యాధి సరికొత్త సంభావనను గుర్తించడానికై రోగి డేటా విశ్లేషించబడింది. డేటాపరిమాణాన్ని బట్టి ఈ అధ్యయనాన్ని భారతదేశ వైద్యశాస్త్రంలోని మొట్టమొదటి పెద్ద డేటా అధ్యయనంగా చెప్పవచ్చు.

## వార్షికోత్సవాలు

**తృతీయ శ్రేణి కేంద్రం**

8వ వార్షికోత్సవం – కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్;

**ద్వితీయ శ్రేణి కేంద్రం**

10వ వార్షికోత్సవం – సుధాకర్ & శ్రీకాంత్ రావి ఐ సెంటర్, కందుకూరు, ఆంధ్రప్రదేశ్

8వ వార్షికోత్సవం – నవ భారత్ ఐ సెంటర్, పాల్వంచ, తెలంగాణ

6వ వార్షికోత్సవం – వై మహాబలేశ్వరప్ప మెమోరియల్ ఐ సెంటర్, బళ్ళారి, కర్ణాటక

4వ వార్షికోత్సవం – ఓ సి ఎల్ ఐ సెంటర్, రాజ్‌గంగ్‌పూర్, ఒడిషా

**దృష్టి కేంద్రాలు**

12వ వార్షికోత్సవం – ఈపురుపాలెం, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్

8వ వార్షికోత్సవం – కల్లూర్, ఖమ్మం, తెలంగాణ

4వ వార్షికోత్సవం – లక్కిడం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్

4వ వార్షికోత్సవం – భోగాపురం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్

4వ వార్షికోత్సవం – లక్కవరపుకోట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్

2వ వార్షికోత్సవం – దుత్తలూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్

2వ వార్షికోత్సవం – వేదాయపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org